
TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ సంపుటి : 1 సంచిక : 62 సోమవారం, సెప్టెంబర్ 14, 2026, పేజీలు - 4 వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR VOLUME : 1 ISSUE: 62 14-09-2026 (MONDAY) PAGES: 4 RS : 5/-




### రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు

# మిగులు బడ్జెట్ వచ్చింది


- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు.



**హైదరాబాద్ :** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్? ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్య మంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు : ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నరు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు.ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం : ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు" –

### ఇకపై ప్రకటనలు ఫైళ్లలో కాదు,

## ఫలితాల్లో చూపించాలి




**న్యూ ఢిల్లీ :** బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమ స్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారు తోందని పేర్కొన్నారు. ఫలి తాలు కనిపించాలి!బ్రిక్స్ సద స్సులో తీసుకున్న నిర్ణయా లను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోం దని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపె డుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

### కేటీఆర్ పీఏ, పీఆర్వోకు


## పోలీసుల నోటీసులు



**హైదరాబాద్ :**
ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌కు సైఫాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 7న అసెంబ్లీ గేట్ నంబర్ 3 వద్ద జరిగిన ఘటనలకు సంబంధించి నమోదైన కేసులో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ నెల 7న అసెంబ్లీ గేట్ నంబర్ 3 వద్ద జరిగిన ఘటనలకు సంబంధించి మహేందర్‌రెడ్డి, మహేశ్‌పై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అలాగే తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అదే సమయంలో పోలీసుల విచారణకు సహకరించాలని హైకోర్టు సూచించింది.ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తాజాగా మహేందర్‌రెడ్డి, మహేశ్‌కు నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం 10 గంటలకు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరై కేసు దర్యాప్తునకు సహకరించాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. పండుగ రోజునే విచారణకు రావాలని నోటీసులు జారీ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

### కోదాడలో కొలువుల జాతరకు రంగం సిద్ధం

## యువతకు భారీ అవకాశాలు



**కోదాడ, సెప్టెంబర్ 13:**
సమాజంలో ప్రస్తుతం అతి పెద్ద సమస్య నిరుద్యోగమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 300 కంపెనీలు వచ్చే అవకాశం ఉందని.. దాదాపు 25 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామాల వారీగా విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరికీ సమాచారం చేరేలా చూడాలని అధికారులను.. పార్టీ నాయకులను ఆదేశించారు. ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న నిరుద్యోగులు వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉందని.. అయితే ప్రతిపక్షాలు నోరు జారకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లో తగినంత నీరు లేకపోవడంతో కొన్ని ప్రాంతాలకు నీటిని అందించలేకపోతున్నామని పేర్కొన్నారు. కోదాడలో జరగనున్న మెగా జాబ్ మేళాకు మంత్రి శ్రీధర్ బాబు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జాబ్ మేళాను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

### మాపై జరుగుతున్న

## అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు



**వరంగల్, సెప్టెంబర్ 13:** తమపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని పార్టీ క్యాడర్‌తోపాటు అభిమానులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ స్పష్టం చేశారు. టీవీలో ప్రసారం అవుతున్నవి ఊహాత్మక కథనాలని.. అవి అబద్ధమని తెలిపారు. తాము ఏ పార్టీలోకి వెళ్లబోమని ప్రకటించారు. కాంగ్రెస్‌లో పుట్టామని.. ఆ పార్టీలోనే కొనసాగుతామని చెప్పారు. ఆదివారం వరంగల్‌లో అభిమానులు, కార్యకర్తల సమావేశంలో భర్త కొండా మురళితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. తనను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారని బాధపడలేదని అన్నారు. కానీ కారణం లేకుండా తొలగించారనే ఆవేదన మాత్రం తనకు ఉందని తెలిపారు.ఇకపై మళ్లీ ప్రజల్లోనే ఉంటామని కొండా సురేఖ ప్రకటించారు. అవినీతి చేయకుండా మంత్రిత్వ శాఖ నిర్వహించానని ఈ సందర్భంగా వివరించారు. ఎంపీపీ నుంచి మంత్రి స్థాయికి తాను ఎదిగానని గుర్తు చేసుకున్నారు. పదవి అనేది అలంకారం మాత్రమేనని పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తే తాను గెలిచానని చెప్పారు. మళ్లీ కాంగ్రెస్ నుంచే పోటీచేసి గెలుస్తానని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి నూటికి నూరు శాతం కొండా సురేఖ గెలుస్తుందని.. మళ్లీ తాను మంత్రి పదవి చేపడతానని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే తనను బర్తరఫ్ చేయడం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఇష్టం లేదని అన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి ఫోన్లు వచ్చాయని.. తన భర్త కొండా మురళీకి పదవి ఇస్తామనే సంకేతాలు వెలువడ్డాయని చెప్పుకొచ్చారు.

### తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్

**సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు**

తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ.42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం.రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.


## మట్టి వినాయకుడిని పూజించాలి



**సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 13 :**
మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో (ఆదివారం) అమర్నాథ్ అన్నదాత సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది 10 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం.. మంచి కార్యక్రమమని అభినందించారు. ఆనాడు పార్వతీదేవి నలుగు మట్టితోనే వినాయకుడిని తయారుచేసిందని వెల్లడించారు.రసాయనాలతో వినాయకుడిని తయారు చేస్తే ఊరందరికీ నష్టం జరుగుతుందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. మట్టి వినాయకుడికి పూజ చేస్తేనే ప్రకృతికి, దేవునికి ఆనందం.. ప్రజలకు ఆరోగ్యమని వ్యాఖ్యానించారు. ప్రతి ఊరికి మట్టి వినాయకుల విగ్రహాలను పెడతామని చెబితే పర్మినెంట్ షెడ్డును తాను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని మాటిచ్చారు. ఈ ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కాల్లాపూర్ భూబాధిత రైతుల వద్దకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు.

**కొప్పుల మహేష్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్.. కుల్కచర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలింపు.**

**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** కాల్లాపూర్ భూ బాధిత రైతులతో మాట్లాడేందుకు వెళ్తున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులను పరిగి పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.అనంతరం వారిని కుల్కచర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.కాల్లాపూర్ ప్రాంతంలో భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకు కొప్పుల మహేష్‌రెడ్డి బయలుదేరిన సమయంలో పోలీసులు అడ్డుకున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.భూ బాధిత రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, రైతులతో చర్చించి వారి ఇబ్బందులకు పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు.

## రాకొండలో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం

**మాజీ సర్పంచ్ చేపల లక్ష్మయ్య ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న బీఎస్ఆర్.**



**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** పరిగి నియోజకవర్గంలోని దోమ మండలం రాకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ చేపల లక్ష్మయ్య ఏర్పాటు చేసిన తేనేటి విందులో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.గ్రామస్థులతో కలసి ఆత్మీయంగా గడిపిన బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ






**ఆదాబ్ సైబరాబాద్, ఆల్విన్ కాలనీ:** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఆల్విన్ కాలనీ ఫేస్--2 సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించి పండుగను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కృత్రిమ రంగులు, విషపదార్థాలతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడంతో పాటు వృక్ష, జంతు జీవనంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణనాథులనే పూజించాలని కోరారు.కార్యక్రమంలో సమ్మారెడ్డి, కట్టా శ్రీనివాస్, నరసింహచారి, సుధాకర్, శ్రీకాంత్, శ్రీను, సాయి ప్రభాకర్, రమేష్, వివేక్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వమే మహోన్నత సేవ

**అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సింగిల్ విండో డైరెక్టర్‌కు వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శ.. ఆర్థిక సాయం**



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్పల్లి :** ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని భావించే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గునుగంటి వెంగళ్‌రావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాజేశ్వరరావు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.వెంగళ్‌రావు ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను ఆప్యాయంగా పలకరించి ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రాజేశ్వరరావు ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో కుటుంబం ఒంటరిగా లేదని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు.వెంగళ్‌రావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రాజేశ్వరరావు తెలిపారు. ఎలాంటి అవసరం వచ్చినా, ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని, సహాయం చేసేందుకు ముందుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## చంద్రగిరి కాలనీలో రైల్వే వంతెనకు వ్యతిరేకత




**అదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి :** చంద్రగిరి కాలనీ మీదుగా ప్రతిపాదించిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కాలనీవాసులు తీవ్రంగా వ్యతిరేకించారు. "మాకొద్దు రైల్వే అండర్ బ్రిడ్జి" అంటూ నిరసన తెలిపారు. ఈ నిర్మాణంతో ఇళ్లు, ఆస్తులు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే నిర్ణయం ఉండాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రజల ఇళ్లకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించేలా రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు సీతారాం వర్మ, నజీర్, సంజీవరెడ్డి, భరద్వాజ్, అశోక్ కుమార్ యాదవ్, శ్వేత, నిషితతో పాటు బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీల వాసులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథులనే పూజించాలి

**కేపీహెచ్‌బీ కాలనీలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**




**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ వసంత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాలను పంపిణీ చేశారు.సర్దార్ పటేల్‌నగర్, భగత్‌సింగ్ నగర్, వసంత్‌నగర్, మలేషియన్ టౌన్‌షిప్, గోపాల్‌నగర్, విశ్వాంబరి శీలా పార్క్ కాలనీల్లో భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతిని కాపాడేందుకు మట్టి గణనాథులను పూజించాలని సూచించారు. మట్టి విగ్రహాలను ఇంట్లోని స్వచ్ఛమైన నీటిలో నిమజ్జనం చేసి, అనంతరం ఆ మట్టిని మొక్కలకు వినియోగిస్తే పర్యావరణానికి మేలు జరగడంతో పాటు మొక్కలకు సహజ ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిలారి బాబు, మలేషియన్ టౌన్‌షిప్ అధ్యక్షుడు కాకర్ల సురేష్ చౌదరి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, చావా శ్రీనివాసరావు, కొడవ రామారావు, కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్ చౌదరి, లెక్చరర్ శ్రీనివాస్, నల్లమోతు ఫణి, శేషారావు, సురేష్, గంటా భీమేశ్వరరావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయాలే కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచి

**రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలి సీపీఎం బాచుపల్లి మండల కమిటీ**







**ఆదాబ్ సైబరాబాద్, ప్రగతినగర్ :** కమ్యూనిస్టు ఉద్యమానికి సీతారాం ఏచూరి చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఎం బాచుపల్లి మండల కమిటీ పేర్కొంది. ఆయన ఆశయాలను ప్రజా ఉద్యమాల్లో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చింది. సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సభను శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మండల కార్యదర్శి బి.వెంకట్రామయ్య తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన సీతారాం ఏచూరి.. దేశంలోని ప్రజా ఉద్యమాలకు, వామపక్ష శక్తులకు స్ఫూర్తిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం కోసం ఆయన సాగించిన పోరాటాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వర్ధంతి సభకు రాజకీయ విశ్లేషకుడు తెలకపల్లి రవి, సీపీఎం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు,ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని బాచుపల్లి మండల కమిటీ విజ్ఞప్తి చేసింది.

# గండిమైసమ్మ--గర్ మధ్య కొత్త మెట్రో డీలక్స్ సర్వీస్

**15 నుంచి అందుబాటులోకి..**
**బాచుపల్లి, మియాపూర్, ఆల్విన్ కాలనీ మీదుగా రాకపోకలు**
**సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని జీడిమెట్ల డిపో మేనేజర్ విజ్ఞప్తి**






**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల:** ప్రయాణికుల సౌకర్యార్థం గండిమైసమ్మ నుంచి గర్ కోకాపేట్ వరకు కొత్త మెట్రో డీలక్స్ బస్సు సర్వీసును ప్రారంభించనున్నట్లు జీడిమెట్ల డిపో మేనేజర్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ మంగళవారం నుంచి సర్వీస్ అందుబాటులోకి రానుంది. రూట్ నంబర్ 199/224జీ కింద నడిచే ఈ బస్సు బాచుపల్లి, మియాపూర్ ఎక్స్ రోడ్, ఆల్విన్ కాలనీ, కొండాపూర్, గచ్చిబౌలి మీదుగా గర్ కోకాపేట్‌కు చేరుకోనుంది.ఈ సర్వీస్‌తో గండిమైసమ్మ, బాచుపల్లి, ప్రగతినగర్, మియాపూర్, ఆల్విన్ కాలనీ, కొండాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల ప్రయాణికులకు గర్ కోకాపేట్ వైపు రాకపోకలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ఈ బస్సు ఉపయోగపడనుంది.గండిమైసమ్మ నుంచి గర్ కోకాపేట్‌కు బయలుదేరే సమయాలు:

ఉదయం 6.45, 7.15, 10.05, 10.35 గంటలకు.. మధ్యాహ్నం 2.00, 2.30 గంటలకు.. సాయంత్రం 5.20, 5.50 గంటలకు బస్సులు బయలుదేరనున్నాయి.

గర్ కోకాపేట్ నుంచి గండిమైసమ్మకు బయలుదేరే సమయాలు:

ఉదయం 8.30, 9.00, 11.40, మధ్యాహ్నం 12.10 గంటలకు.. మధ్యాహ్నం 3.45, 4.15 గంటలకు.. సాయంత్రం 7.00, 7.30 గంటలకు బస్సులు నడవనున్నాయి.

ప్రయాణికులు ఈ కొత్త సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని జీడిమెట్ల డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలు మానుకోవాలి

**అసెంబ్లీలో చర్చకు అవకాశం ఉన్నా బయట మాక్ అసెంబ్లీ ఎందుకు? కల్వ సుజాత ఫైర్**




**ఆదాబ్ సైబరాబాద్, బాచుపల్లి:** బీఆర్ఎస్ నేతలు రాజకీయ డ్రామాలు మానుకుని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత సూచించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తనను నియమించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా కాంగ్రెస్ కమిటీకి కల్వ సుజాత కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు శాసనసభ స్పీకర్, ఆయన తల్లి, కులంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటూ ప్రజా సమస్యలపై చర్చకు బీఆర్ఎస్ నేతలు ఆటంకం కలిగిస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీలోనే నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ బయట మాక్ అసెంబ్లీ నిర్వహించడం రాజకీయ డ్రామా తప్ప మరొకటి కాదని ఆమె అన్నారు. ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్.. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

22ఏ భూములపై గందరగోళం

22ఏ భూముల అంశంపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని కల్వ సుజాత ఆరోపించారు. వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు రక్షించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు సక్రమంగా ఉండేలా పార్టీ కార్యకర్తలు ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తుందని కల్వ సుజాత ధీమా వ్యక్తం చేశారు.

సమావేశంలో డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా జిల్లా అధ్యక్షురాలు, మహిళా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

**పర్యావరణహిత వినాయక చవితికి ప్రజలు సహకరించాలి: బండి రమేష్**

**ఆదాబ్ సైబరాబాద్, బాలానగర్:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలానగర్ డివిజన్ రాజు కాలనీలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానికులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చన్నారు. ప్రభుత్వం సైతం మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టి పండుగలను పర్యావరణహితంగా నిర్వహించేలా ప్రజలను ప్రోత్సహిస్తోందని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పుష్పారెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, డీసీసీ అధికార ప్రతినిధి మధుమోహన్, భరత్, జల్లి శివ, పద్మావతి, ఊర్మిళ, సాయిభారతి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ అయి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: కూన శ్రీశైలం గౌడ్





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** సుభాష్‌నగర్ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ అయి మాత 611వ దినోత్సవ వేడుకల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయి మాతాజీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ అయి మాతాజీ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ అయి మాత 611వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన శిరివి సమాజ్, జీడిమెట్ల నిర్వాహకులను కూన శ్రీశైలం గౌడ్ అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్ఞానమాలతో మహనీయులకు నివాళి



**అదాబ్ సైబరాబాద్, కాప్రా:** జమ్మిగడ్డ లోని బి.జె.ఆర్. కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో 224వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమ నిర్వాహకుడు తాడూరి గగన్‌కుమార్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జ్ఞానమాల కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జ్ఞానమాల టీం అడ్వైజర్ ఎస్.ఏ. రహీం, కోఆర్డినేటర్ నర్సింహాచారి, సభ్యులు కర్ణాకర్, స్వామి, శ్రీనివాస్, నాగేష్ పాల్గొన్నారు.

# బీజేఆర్ నగర్ గౌడ సంఘం నూతన కమిటీ



**అదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** బీజేఆర్ నగర్, పరిసర కాలనీల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబ్బాక రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మెరుగు బిక్షపతి, తండా ప్రభాకర్ గౌడ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బండకింద భరత్ గౌడ్, కోశాధికారిగా దంతూరి శివకుమార్ గౌడ్, సహాయ కార్యదర్శిగా దుబ్బాక నవీన్ గౌడ్ ఎంపికయ్యారు. సలహాదారులుగా వడ్లకొండ వెంకటేశ్వర్లు, మొక్తల శంకరయ్య గౌడ్, పుట్ట బిక్షపతి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బి.ఈశ్వర్ గౌడ్, బి.కృష్ణ గౌడ్, ఎన్.వెంకన్న గౌడ్, దంతూరి రజినీకుమార్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.

# పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**ఆత్మగౌరవ భవనంతో పేదల పిల్లలకు ప్రయోజనం కలగాలి**
**సీఎం రేవంత్‌రెడ్డి**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** పేద ఆర్యవైశ్య కుటుంబాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సౌమ్యులు, మానవతావాదులుగా ఆర్యవైశ్యులు సమాజంలో విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో నిర్మించనున్న ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయానికి సీఎం ఆదివారం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ.. ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ భవనం కేవలం నిర్మాణానికే పరిమితం కాకుండా పేద ఆర్యవైశ్య కుటుంబాల పిల్లలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధులకు సూచించారు.
గాంధీ నుంచి రోశయ్య వరకు..
సాధారణ ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన మహాత్మాగాంధీ ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదగడం దేశానికే గర్వకారణమని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో గాంధీ విగ్రహాలు కనిపిస్తాయని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగాన్ని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన సేవలను సీఎం ప్రస్తావించారు.
విశ్వాసానికి బ్రాండ్ అంబాసిడర్లు
గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సరుకులు అరువుగా అందిస్తూ మానవతా దృక్పథంతో వ్యవహరించే ఆర్యవైశ్యులు విశ్వాసానికి బ్రాండ్ అంబాసిడర్లని సీఎం అభివర్ణించారు. ముందుచూపుతో వ్యవహరించడం, జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవడం ఆర్యవైశ్యుల డీఎన్ఏలోనే ఉందన్నారు.
ఐక్యతే రాజకీయ బలం
ఆర్యవైశ్యులంతా కలిసికట్టుగా, సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తేనే బలం చేకూరుతుందని సీఎం సూచించారు. ఐక్యతతో తమ రాజకీయ వాటాను తామే సాధించుకోవచ్చన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించిందని గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 22/ఏ జాబితా నుంచి ప్లాట్లను తొలగిస్తాం

**రెవెన్యూ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తా**
**కూన శ్రీశైలం గౌడ్ హామీ**





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** నియోజకవర్గ పరిధిలో 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చిన కాలనీల ప్లాట్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు.
తమ ప్లాట్లను 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు, లావాదేవీలు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు తెలిపారు. అలాగే అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 22/ఏ నిషేధిత జాబితాలో పెద్దఎత్తున భూములు, ప్లాట్లను చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ప్రజల ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించే అంశాన్ని తక్షణమే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వినాయక చవితి వేడుకలకు సంబంధించి పలువురు నిర్వహిస్తున్న గణపతి పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ నిర్వాహకులు కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానపత్రికలు అందజేశారు. కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే అబద్ధాలు మాట్లాడారు.. భూములు ఇచ్చేది లేదు

**పరిగి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై భగ్గుమన్న బట్లచందారం రైతులు.**
**"ఎప్పుడు భూములు ఇస్తామని చెప్పామో నిరూపించాలి.. ప్రాణాలు పోయినా భూములు ఇవ్వం".**



**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** దోమ మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మూడు గ్రామాల రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారని పరిగి ఎమ్మెల్యే అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై బట్లచందారం గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తూ రైతులు శనివారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇస్తామని ఎక్కడా, ఎప్పుడూ చెప్పలేదని రైతులు స్పష్టం చేశారు. "మేము భూములు ఇస్తామని ఎప్పుడు చెప్పామో ఎమ్మెల్యే నిరూపించాలి" అంటూ సవాల్ విసిరారు. నిండు అసెంబ్లీలో రైతుల భూములకు సంబంధించి అసత్య వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ జీవనాధారం పూర్తిగా వ్యవసాయ భూములపైనే ఆధారపడి ఉందని రైతులు తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం తాము స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నామంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చిచెప్పారు. తమ అభిప్రాయాలను పట్టించుకోకుండా భూముల విషయంలో ప్రభుత్వం లేదా ప్రజాప్రతినిధులు ముందుకు వస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. "ప్రాణాలు పోయినా సరే.. ఏ పరిస్థితుల్లోనూ మా భూములు ఇచ్చేది లేదు" అంటూ రైతులు స్పష్టం చేశారు. రైతుల అనుమతి లేకుండా భూములపై నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని, రైతుల భూముల విషయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో తమ భూములను తీసుకునే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని బట్లచందారం రైతులు తేల్చిచెప్పారు.

# ఛలో జగిత్యాల సభను విజయవంతం చేయాలి

**కులగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలి.**
**ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి.**



**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** జగిత్యాలలో నిర్వహించనున్న బాంసెఫ్ 13వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పరిగిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2027లో నిర్వహించనున్న కులగణనలో ప్రత్యేకంగా ఓబీసీ కాలమ్‌ను ప్రవేశపెట్టి, కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు తగిన వాటా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ విధానాన్ని అమలు చేసి ఓటు హక్కును పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జగిత్యాలలో నిర్వహించనున్న బాంసెఫ్ 13వ రాష్ట్ర మహాసభలకు ప్రజలు, యువత, మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు కోళ్ల జనార్దన్ గౌడ్, బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, పరిగి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పాత్లావత్ గట్యా నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్, భారత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, తెలంగాణ ఉద్యమకారులు రామన్న మాదిగ, డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు నర్సింహులు, మూడవత్ రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# గణేశ్ ఉత్సవాలపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి..**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :**
హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా మున్సిపల్, పోలీసు శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయం కోసం ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై శనివారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.
కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్
గణేశ్ ఉత్సవాలపై నిరంతర పర్యవేక్షణ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.
మండపాల వివరాలు ముందుగానే పోలీసులకు
గణేశ్ మండపాలకు అతిథులను ఆహ్వానించే సందర్భాల్లో వారి వివరాలను నిర్వాహకులు సంబంధిత పోలీసు కమిషనరేట్‌కు ముందుగానే అందించాలని సీఎం కోరారు. మండపాలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే సమాచారాన్ని ముందుగానే అందిస్తే ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పోలీసులకు వీలవుతుందని తెలిపారు.
నిర్వాహకుల సమస్యలు పరిష్కరిస్తాం
గణేశ్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగేందుకు నిర్వాహకులు ప్రభుత్వానికి సహకరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఉత్సవాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు.
మండపాలకు ఉచిత విద్యుత్
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. మండపాల నిర్వాహకులు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకుని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు
నిమజ్జన ప్రక్రియ సాఫీగా, సురక్షితంగా సాగేందుకు చెరువుల చుట్టూ క్రేన్లు ఏర్పాటు చేసేందుకు అనువుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాట్లు చేస్తున్న తరహాలోనే గణేశ్ నిమజ్జనానికి అవసరమైన సదుపాయాలను నిర్మాణ దశలోనే కల్పించాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, నగర ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, హైడ్రా కమిషనర్లు, పోలీసు ఉన్నతాధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# 69 అడుగుల ఎకో ఫ్రెండ్లీ గణపయ్య - ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ విశేషాలు ఇవే!



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఖైరతాబాద్ బడా గణేశుడు అంటే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గణేశ్ నవరాత్రులు అంటే అందరి చూపు ఈయనపైనే ఉంటుంది. విగ్రహ తయారీ పనులు ప్రారంభం నుంచి వినాయకుడి ఆగమన్, నిమజ్జనం వరకు ప్రతి దశ ఎంతో కీలకంగా ఉంటుంది. ప్రతీ కైంకర్యం ఒక పండుగలా జరుగుతుంది. ఏటా సరికొత్త రూపంలో కొలువుదీరే ఈ బడా గణేశుడు ఈసారి పంచముఖ సంకటహర మహా గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. అయితే ఈ భారీ విగ్రహం వెనక వందలాది మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. 3 నెలల పాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి ఈ మహా విగ్రహానికి జీవం పోస్తారు. అయితే ఈసారి ఖైరతాబాద్ బడా గణనాథుడి తయారీ, కళాకారుల శ్రమ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఒక్క అడుగుతో ప్రారంభమై గణేశుడి నిర్మాణ పనులు మొదటగా నిర్జల ఏకాదశి రోజున కర్రపూజతో మొదలవుతాయి. అంటే వినాయక చవితికి మూడు నెలల ముందే గణేశ్ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. గత కొన్నేళ్లుగా పర్యావరణహితమైన మట్టి గణపతినే ఉత్సవ సమితి తయారు చేయిస్తోంది. ప్రధాన విగ్రహంతో పాటు పక్కన నెలకొల్పే చిన్న విగ్రహాలను కూడా మట్టితోనే ఏర్పాటు చేస్తారు. 1954 నుంచి ఖైరతాబాద్? ఉత్సవాలు ఎంతో ఘనంగా కొనసాగుతూ వస్తున్నాయి.

ఒక్క అడుగుతో ప్రారంభమై 70 అడుగులకు పైగా విగ్రహం ఎత్తు పెంచుతూ తయారు చేశారు. అయితే కరోనా అనంతరం ఏటా క్రమంగా ఒక్కో అడుగు ఎత్తు తగ్గిస్తూ వస్తున్నారు. బడా గణేశుడికి రూపమిచ్చారిలా ఈ ఏడాది 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతిని సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు ఈ నిర్మాణంలో భాగమయ్యారు. ముందుగా భారీ విగ్రహానికి అంతర్గత నిర్మాణాన్ని సిద్ధం చేశారు. స్టీల్ రాడ్లు, మెష్, కలపతో కూడిన సపోర్టింగ్ నిర్మాణంతో వినాయకుడి ఆకృతికి రు. ముందుగా భారీ విగ్రహానికి అంతర్గత పునాది వేశారు. ఆ తర్వాత ఎండిన వరి గడ్డిని పొరలుగా అమర్చి దానిపై మట్టి, ఇసుక మిశ్రమాన్ని పూస్తూ ఒక్కో అవయవానికి రూపం ఇచ్చారు.ఎకో ఫ్రెండ్లీ పదార్థాలతో తయారీగత కొన్నేళ్లుగా పర్యావరణ హితంగా విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహ తయారీ కోసం రాజస్థాన్ నుంచి తెచ్చిన సుమారు 1000 బ్యాగుల నేచురల్ రివర్ క్లే పౌడర్?ను హైదరాబాద్‌లో లభించే ఇసుకతో కలిపి వినియోగించారు. 30 టన్నుల స్టీల్, 22 టన్నుల కర్రలు, వందల మోపుల గడ్డి ఇలా ఎకో ఫ్రెండ్లీ పదార్థాలతో విగ్రహ తయారీ చేశారు. ప్రధాన గణేశుడే కాదు పక్కన ప్రతిష్ఠించే విగ్రహాలను కూడా ఇదే తరహాలో తయారు చేస్తారు. మొదటగా విడి భాగాలను స్టీల్ తో మౌల్డ్ తయారు చేసుకుని, తర్వాత మట్టి పనులు ప్రారంభిస్తారు. ఇలా ఒక్కో భాగాన్ని తీర్చిదిద్దడం వెనక ఎంతో నైపుణ్యం దాగి ఉంటుంది. మట్టి పగుళ్లు రాకుండా సుతిలి పొడి, ఇసుక, గడ్డి మిశ్రమంతో విగ్రహ పైభాగాన్ని సున్నితంగా తీర్చిదిద్దారు. చివరిగా వాటర్ కలర్స్?తో విగ్రహానికి తుది మెరుగులు దిద్దారు. చూడటానికి ఎంతో అందంగా కనిపించే ఈ 69 అడుగుల మహాగణపతి వెనక మూడు నెలల ప్రణాళిక, 150 మందికి పైగా శ్రామికులు శ్రమ, పలు రాష్ట్రాల కళాకారుల నైపుణ్యం దాగి ఉన్నాయి.

## ఎస్ఐఆర్ నోటీసులకు పత్రాలు సమర్పించిన బహుజన్ ముక్తి పార్టీ.

**ప్రజలకు అందుబాటులో ఉండి సహాయపడాలి.**

**పాత్లావత్ గట్యా నాయక్.**



**ఆదాబ్ సైబరాబాద్, పరిగి,** దోమ మండలం దిర్సంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, పరిగి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పాత్లావత్ గట్యా నాయక్ పరిశీలించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించి జారీ అయిన నోటీసులకు అవసరమైన పత్రాలను దిర్సంపల్లి తండా గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా గట్యా నాయక్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. ఓటర్లకు జారీ అవుతున్న నోటీసులపై అవగాహన కల్పించి, వాటికి ఎలాంటి పత్రాలు జతచేసి సమర్పించాలో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని మేధావులు, యువతను కోరారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోటీసులకు సంబంధించిన పత్రాలను సేకరించి సమర్పించేందుకు సహాయపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, గ్రామ పెద్దలు యూసుఫ్, గంగాబాయి, మూడవత్ రవీందర్, రాజు నాయక్, హన్మీబాయి, నోటీసులు అందుకున్న బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, మీడియాపై పోలీసుల దౌర్జన్యం.



**హైదరాబాద్** కుత్బుల్లాపూర్ జలమండలి విభాగంలో మీటర్ రీడర్‌గా పనిచేస్తున్న కిరణ్ అనే వ్యక్తి జీతాలు రాక గుండెపోటుతో మృతి చెందాడని తెలిసిందే. కొద్ది రోజులుగా జలమండలి కార్మికుల సమ్మెలో పాల్గొంటున్న కిరణ్.. అధికారుల వేధింపులు, జీతాలు రాకపోవడం, ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆవేదనకు గురైనట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. రోజూ సమ్మెలో పాల్గొంటూ తెలంగాణ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని పోరాడుతున్న క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ -- బాలానగర్ సమీపంలోని ఫతేనగర్‌లో నిరసనలో పాల్గొని వచ్చాక గుండెపోటుతో చనిపోయిన జలమండలి మీటర్ రీడర్ కిరణ్ ముదిరాజ్ ఇంటి వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ప్రభుత్వ తీరు విరుచుకుపడుతూనే.. మరోవైపు ఉద్యోగులను గల్ల పట్టుకుని లాక్కెళ్లడం వీడియోలో చూడొచ్చు. పోలీసుల తీరుపై తీవ్ర అభ్యంతరం చేస్తున్నప్పటికీ వినకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం చూడొచ్చు. దీనికి సంబంధించిన వీడియో కాంగ్రెస్ సర్కార్‌లో ఖాకీల అరాచకం ఎలా ఉందో చెప్పకనే చెబుతోంది.

# వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు

**సిద్దిపేట జిల్లా, ఆగస్టు 13 :** విఘ్నేశ్వరుడు దేవుడే కాకుండా ప్రజలందరికీ మార్గదర్శకుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక విగ్రహాన్ని ఎంత పెద్దగా పెట్టామన్నది ముఖ్యం కాదని.. ఎంత భక్తిశ్రద్ధలతో పూజించామన్నదే ముఖ్యమన్నారు. ఊరికి ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజించాలని తాను గతంలో చెప్పానని గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా, వార్డులోనైనా ఒక్కటే ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే తాను పర్మినెంట్ షెడ్డు నిర్మించి ఇస్తానని పిలుపునిచ్చారు...రసాయనాలతో కూడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేయడంతో నీళ్లలో ఉండే జీవరాశులు చనిపోవడంతోపాటు భూమి కలుషితమై ప్రజా ఆరోగ్యానికి కీడు చేసే క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు... వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు ఉన్నాయి. ఆయన పెద్ద తల గొప్పగా ఆలోచించమని చెబుతుంది... పెద్ద చెవులు ప్రజల మాట వినాలని చెబుతాయి... చిన్న కళ్లు లక్ష్యంపై దృష్టి పెట్టాలని చెబుతాయి. ఆయన తొండం పరిస్థితులకు అనుగుణంగా



ముందుకు సాగాలని నేర్పుతుంది. అందుకే గణపతి కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదు... మన జీవితానికి మార్గదర్శకుడన్నారు..ప్రకృతిని ప్రేమించి, పుష్పాలను ప్రేమించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ వారిదన్నారు. దక్షిణ భారతదేశంలోనే అమర్నాథ్ అన్నా సేవ సమితి ప్రసిద్ధిగాంచిందన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 16 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలందించడం గొప్ప విషయమన్నారు. అలాగే ప్రకృతిని ప్రేమిస్తూ 16 సంవత్సరాలుగా సిద్దిపేటలో ప్రతి సంవత్సరం 10 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ముందు విఘ్నేశ్వరుని పూజించే చేపడుతామని ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానారు. విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా హరీశ్ రావు ప్రజలందరికి వినాయకచవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది, పూజించేది విఘ్నేశ్వరుడినే... ఆ దేవుడి అనుగ్రహంతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలన్నారు. నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలి.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు.. మట్టి గణపతి ప్రతిమను పూజించాలి 'మట్టి గణపతే మహా గణపతి అని అన్నారు.

# పోలీస్ కస్టడీకి ఆర్మీ ఆయుధాల చోరీ కేసు నిందితుడు - పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీయనున్న పోలీసులు



**హైదరాబాద్ :** సికింద్రాబాద్ బొల్లారం కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వెలుగుచూసిన వెంటనే అప్రమత్తమైన ఆర్మీ, పోలీసులు, నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఎట్టకేలకు చోరీకి గురైన 10 రోజు ల అనంతరం ఆయుధాలను ఇటీవల స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. 15వ తేదీ నుంచి పోలీస్ కస్టడీఇందులో భాగంగ ఆయుధాల కేసు ప్రధాన సూత్రధారిగా ఉన్న నిందితుడు మల్లేశ్‌ను సికింద్రాబాద్ కోర్టులో హాజరుప ిరిచారు. కోర్టు నిందితుడికి 7 రోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు ఆదేశాలతో ఈనెల 15వ తేదీ నుంచి వారం రోజులపాటు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు. అసలు కుట్రదారులెవరు :పటిష్ఠ భద్రత ఉన్న ప్రాంతం నుంచి ఏకంగా ఆర్మీ ఆయుధాలనే చోరీ చేయడంపై పోలీసులు ముమ్మ రంగా దర్యాప్తు చేయనున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కుట్రదా రులు ఎవరు దీని వెనుక ఉన్న ముఠా నెట్‌వర్క్ ఏంటి? ఆయుధాల ను ఎవరికి ఇవ్వాలనుకున్నారు? వంటి వివరాలను రాబట్టనున్నారు .కేవలం ఒకే కోణంలో కాకుండా, కేసులోని అనుమానితులనూ నిందితుడు మల్లేశ్‌తో ముఖాముఖి కూర్చోబెట్టి ఉమ్మడిగా విచారించాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలాల్లోని తేడాలను బట్టబయలు చేస్తూ అసలు నిజాలను తెలుసుకొనేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నారు.లోపలి వ్యక్తుల హస్తం ఉందా?అత్యంత భద్రత కలిగిన ప్రాంతం నుంచి ఆర్మీ ఆయుధాలను బయటకు తీసుకురావడం వెనుక లోపలి వ్యక్తుల హస్తం ఉందా? చోరీ వెనుక మొత్తం ఎంతమంది ఉన్నారనే వివరాలను పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా నిగ్గు తేల్చనున్నారు. నిందితుడు మల్లేశ్? నుంచి లభించే ఆధారంగా ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మొత్తం దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని వివరాలను ఎన్?ఐఏ సహా ఇతర దర్యాప్తు సంస్థలకు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పోలీస్? కస్టడీలో భాగంగా మరిన్ని కీలక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభం



**హైదరాబాద్:** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభమైంది. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ (ఆదివారం) ఆస్పత్రికి చేరుకుని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆయన పరిశీలించారు. వాటి వినియోగంపై నిపుణులను అడిగి తెలుసుకున్నారు.
వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలను మరింత విస్తృతం చేయడం, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంపై రాజనర్సింహ చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ వాణి, టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ బీరప్ప, డాక్టర్ విమల థామస్, డాక్టర్ సుధీర్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్.. 50శాతం పెరిగిన బస్సు ఛార్జీలు!




**హైదరాబాద్ :**ఆర్టీసీ ప్రయాణికులు బిగ్ షాక్ తగిలింది.. వరుస పండగల సెలవుల నేపథ్యంలో బస్సు చార్జీలు భారీగా పెంచినట్టు తెలుస్తోంది. సాధారణ రోజులతో పోల్చుతే ప్రస్తుతం స్పెషల్ బస్సుల్లో ఛార్జీలు 50 శాతం అదనంగా వసూలు చేస్తోంది ఆర్టీసీ. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, ఖమ్మం, కరీంనగర్, సత్తుపల్లికి వెళ్లే స్పెషల్ బస్సుల్లో ఈ చార్జీలు అమల్లో ఉండనున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. అలాగే డీలక్స్, సూపర్‌లగ్జరీ, రాజధాని బస్సుల్లో.. ఏసీ, ఆర్ నాన్ ఏసీ.. సర్వీస్‌ను బట్టి ఛార్జీలను వసూలు చేస్తోంది ఆర్టీసీ.ప్రస్తుతం పండుగ సీజన్‌లో నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోన్నట్టు ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ సర్వీసుల్లో ఛార్జీలను సవరిస్తున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. 2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (+ూ వీం. చీశ్. 16) ప్రకారం, ఈ సర్వీసుల ఛార్జీలను సవరించినట్టు పేర్కొంది. పండుగ సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీల కంటే గరిష్టంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్టు ఈ జీవోలో స్పష్టం చేసింది.

# తెలంగాణలో దంచికొడుతున్న వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్ :**తెలంగాణపై అల్పపీడన ప్రభావం.. రెండ్రోజులు వర్షాలే ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ గత 24 గంటల్లో పలుచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు ప్రాజెక్టులకు పెరుగుతున్న వరద నీరు.. అప్రమత్తమైన అధికారులు బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెల ంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుసు న్నాయి. రానున్న రెండ్రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబా ద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం కూడా ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది.గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో అత్యధికంగా 9.35 సెం.మీ., ఖమ్మం జిల్లా కారేపల్లిలో 6.5 సెం.మీ. వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఏకంగా 13.55 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడించాయి. ఈ వర్షాల కారణంగా ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టివాగు, కుమరం భీం ప్రాజెక్టుల్లోకి 2,172 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులు, ఉండాలని అధికారులు సూచించారు. ఇక హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.


EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

TGTEL/26/A4985

ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD



## ఆశ్రమ పాఠశాల విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన.. హెచ్‌ఎం సహా ముగ్గురిపై వేటు

**పోలవరం జిల్లా**




అడ్డతీగల మండలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని గర్భం దాల్చిన ఘటనపై ఏపీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించి ంది. విధుల్లో నిర్లక్ష్యం వహించినం దుకు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలితో సహా ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) రుక్మాండయ్య వివరాలు వెల్లడించారు. పాఠశాల హెచ్‌ఎం దూడ శాంతమతి, హాస్టల్ వార్డెన్ పల్లాల విజయగంధం, తరగతి ఉపాధ్యాయురాలు కాకూరి లోవమ్మలను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. సిబ్బంది పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ దురదృష్టకర సంఘటన జరిగిందని ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. ఈ దారుణానికి పాల్పడిన పాఠశాల వంట మనిషి మంగరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు రుక్మాండయ్య పేర్కొన్నారు. బాధితురాలికి అవసరమైన వైద్య సహాయం, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై శాఖాపరమైన విచారణ కూడా కొనసాగుతోందని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీకి 'అల్పపీడనం' ముప్పు అప్రమత్తమైన ప్రభుత్వం

**అమరావతి:** ఎల్‌నినో ప్రభావంతో ముఖం చాటేసిన వరుణుడు కరుణిస్తుండటంతో ప్రజలు, రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. శనివారం సాయంత్రం రాష్ట్రంలో అనేత ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో రహదారులు జలమయవ ంయ్యాయి. మరోవైపు అల్పపీడన ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని, 24 గంటల్లో ఇది విదర్భ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో నేడు(ఆదివారం) ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. దక్షిణ కోస్తాలో ఓ మోస్తరు వానలు, రాయలసీమలో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కోనసీమ జిల్లా



మలికిపురంలో అత్యధికంగా 79.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరులోని శారదా కాలనీలో 50.18 మిల్లీమీటర్లు, ఎన్టీఆర్ జిల్లా గుణదలలో 49, కృష్ణా జిల్లా నందమూరులో 38.5, పోలవరం జిల్లా కూనవరంలో 32.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది. తిరుమలలో భారీ వర్షం: శ్రీవారి బ్రహ్మోత్స వాలు ప్రారంభంకానున్న వేళ తిరుమలలో భారీ వర్షం కురిసింది. తిరుమల వ్యాప్తంగా రోడ్లపై నీరు ప్రవహించింది. ఇటీవల వరుణయాగం పూర్తిచేసుకున్న అనంతరం శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంటపాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటి ప్రవాహంతో కనిపించాయి. భక్తులు ఆలయ సమీపంలోని వాహన మండప ం, రాంభగీచ ఎదురుగా ఉన్న షెడ్లలో తలదాచుకున్నారు. కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న భక్తులు వర్షంతో ఉపశమనం పొందారు.

కోనసీమలో జోరువాన: అల్పపీడనం ప్రభావ ంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వర్షం దంచికొట్టింది. శనివారం జిల్లావ్యాప్తంగా సగటున 37.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆయుర్వేద వైద్యశాలల ముందు భారీగా వర్షపు నీరు నిలిచింది. అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం సమీపంలో అమలాపురం–రావుల పాలెం ప్రధాన రహదారిపై చెట్టు కుప్పకూలింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. నీటిమునిగిన నిడదవోలు బస్టాండ్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు బస్టాండ్ జలమయమైంది. చిన్నపాటి వర్షం కురిసినా బస్టాండ్‌లో నీరు నిలబడిపోతుంది. మురుగునీరుతో పాటు కలిసిపోయి ప్రాంగణ ంలో ప్రవహించడంతో ప్లాట్‌ఫామ్‌ల్లోకి చేరుకు నేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే సమస్య వేధిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో ఓసారి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కందుల దుర్గేష్ బస్టాండ్ నీట మునిగినప్పుడు పరిశీలించారు. సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఇప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్‌లో వాన నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన - ఒక్కరోజే 2.22 లక్షల కేసులు పరిష్కారం

**విజయనగరం:** జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, హైకోర్టు న్యాయసేవల కమిటీ ఛైర్మన్ జస్టిస్ బట్టు దేవానంద్ మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 441 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. శనివారం సాయంత్రా నికి రాజీకి అవకాశమున్న 2,22,770 కేసులను ఇరువర్గాల మధ్య సామరస్యపూ ర్వకంగా పరిష్కరించారు. హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో మొత్తం నాలుగు లోక్ అదాలత్ బెంచ్‌లను



నిర్వహించారు. జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ ఆలపాటి గిరిధర్, జస్టిస్ చింతలపూడి పురుషోత్తం కుమార్‌లు ఆయా బెంచ్‌లకు అధ్యక్షత వహించారు. 76 కేసులను పరిష్కరించారు. రూ.1.26 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీచేశారు. అలాగే విశాఖపట్నం లోని రుణ వసూళ్ల ట్రైబ్యునల్(డీఆర్టీ) బెంచ్‌లో 13 కేసులను పరిష్కరించి రూ.46.11 కోట్ల పరిహార చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. సామరస్యపూర్వకంగా పరిష్కరించడం : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని గురజాల కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 43 ఏళ్లనాటి 71.51 ఎకరాల భూసేకరణకు సంబంధించిన అప్పీళ్లను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం విశేషం. సుదీర్ఘ కాలం కొనసాగిన వివాదానికి పరస్పర అంగీకారంతో తెరపడింది. దీంతో భూములిచ్చిన రైతులకు ఉపశమనం లభించింది. మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామంలో 400/220 కేవీ సబ్‌స్టేషన్‌ఏర్పాటు కోసం 1983లో 71.51 ఎకరాలు వ్యవహారమైగురజాలలోని పదో అదనపు జిల్లా కోర్టులో 24 అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఈ అప్పీళ్లను ఇరుపక్షాల మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కరించారు. ఈ కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చిన రైతులు, పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న న్యాయాధికారులను గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి(పీడీజే) బి.సాయి కల్యాణ చక్రవర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందించారు. గుంటూరు జిల్లా న్యాయశాఖ మరో రికార్డు : రాష్ట్రస్థాయిలో సివిల్ కేసుల పరిష్కారంలో ఉమ్మడి గుంటూరు జిల్లా న్యాయశాఖ మరోసారి రికార్డు సృష్టించింది. జాతీయ లోక్ అదాలత్‌లో వరుసగా ఆరోసారి మొదటిస్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాధ్యమైంది. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,041 సివిల్ కేసుల పరిష్కారంతో ఉమ్మడి గుంటూరు జిల్లా తొలిస్థానంలో, 489 కేసుల పరిష్కారంతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో, 446 కేసుల పరిష్కారంతో కృష్ణాజిల్లా మూడోస్థానంలో నిలిచాయి.

## వైసీపీలో కీలక మార్పులు.. పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్



**గుంటూరు :**వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు నేతలకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధానంగా ప్రాంతీయ సమన్వయకర్తల (రీజనల్ కోఆర్డినేటర్ల) నియామకాల్లో ఈ మార్పులు జరిగాయి. తాజా మార్పుల ప్రకారం.. ఎంపీ వై.వి. సుబ్బారెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. గతంలో ఆయన కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను పర్యవేక్షించేవారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి ప్రకాశం జిల్లాల సమన్వయ బాధ్యతలను అప్పగించారు. ఇక మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉమ్మడి నెల్లూరు జిల్లా బాధ్యతలకు పరిమితం చేశారు. ఇదే క్రమంలో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గానికి చెందిన బీరక సురేంద్రబాబును రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. వీటితో పాటు డీఎస్సీ–2025లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు ఒక పోరాట కమిటీని, న్యాయపోరాటం కోసం లీగల్ సెల్‌ను కూడా జగన్ ఏర్పాటు చేశారు. డీఎస్సీ పోరాట కమిటీలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తమడం కల్పలత, పానుగంటి చైతన్య, రవిచంద్ర ఉండగా.. లీగల్ సెల్‌లో పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జీవీఎస్ కిషోర్‌లను సభ్యులుగా నియమించారు.

## గోవా వెళ్లి అశోక్ గజపతిరాజు ఆశీస్సులు అందుకున్న చిన్న శ్రీను



**విజయనగరం:** ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. గోవాలో జరిగిన ఈ భేటీలో ఆయన కుమార్తె సిరి సహస్ర కూడా ఉన్నారు. గోవాలోని గవర్నర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో అశోక్ గజ పతిరాజు.. చిన్న శ్రీనుకు, ఆయన కుమార్తెకు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా టీడీపీ ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కూడా వారితో పాటు ఉండి, చిన్న శ్రీను కుటు ంబానికి ఆతిథ్యం ఇచ్చారు. సమావేశం అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చం ద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఆదేశాలను, అలాగే అశోక్ గజపతిరాజు వంటి పెద్దల సూచనలను తాను తు.చ. తప్పకుండా పాటిస్తానని స్పష్టం చేశారు. కేవలం ఆయన ఆశీస్సు లు, మార్గనిర్దేశం కోసమే ప్రత్యేకంగా కలిసినట్లు వివరించారు. కాగా, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు మేనల్లుడైన చిన్న శ్రీను, ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి తన కుమార్తె సిరి సహ స్రతో కలిసి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఉండవల్లిలో చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో విజయనగరం ం సీనియర్ నేత అశోక్ గజపతి రాజుతో చిన్న శ్రీను భేటీకి రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?

**విజయనగరం జిల్లా :**భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయానికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమా నాశ్రయం చేరుకునేందుకు ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పి ంచారు, ఏయే సమయాల్లో బస్సులు తిప్పుతున్నారు, ఎన్ని విమా నాలు రాకపోకలు సాగిస్తున్నాయి, ఆయా సమయాలకు తగ్గట్టు రవాణా సౌకర్యం ఉందా తదితర వివరాలను తమ ముందు ఉం చాలని ఆదేశించింది. విచారణ వాయిదా వేసిన కోర్టు : ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సివిల్, వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్?ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్




వేశారు. ప్రయాణికుల ఇబ్బందులు: వారి తరఫున న్యాయవాది వి.లక్ష్మీహరీశ్? వాదనలు వినిపిస్తూ భోగాపురం విమానాశ్రయం చేరుకోవడానికి పెద్ద సమస్యగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అన్నారు. బస్సుల సౌకర్యం లేదన్నారు. ఒకసారిగా విశాఖ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భోగాపురం విమానాశ్రయానికి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలేమిటో చెప్పాలని ఏజీని ప్రశ్నించింది. ప్రభుత్వ వివరణకు కోర్టు సూటి ప్రశ్న : రాష్ట్రప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ సాధారణ రవాణా బస్సుల సౌకర్యంతో పాటు అదనంగా 20 ఎలక్ట్రికల్ బస్సులు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నడుస్తున్నాయన్నారు. కార్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాదనలపై ధర్మాసనం స్పందిస్తూ రాత్రి ఏడు గంటల తర్వాత విమానాలు రాకపోకలు సాగించడం లేదా అని ప్రశ్నించింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన బస్సులు సరిపోవేమోనని అభిప్రాయపడింది. విమానాల రాకపోకల సమయం, ఆ సమయాల్లో కల్పించిన రవాణా సౌకర్యాలేమిటో కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది.


## వినాయక చవితి వేళ... పురాణపండ 'గౌరీపుత్ర' సందడి

**విజయవాడ:**పురాణపండ శ్రీనివాస్ 'గౌరీపుత్ర నమస్తేస్తు' గ్రంథం ఈ పుస్తకానికి భక్తుల నుంచి భారీ స్పందన వ్రతకల్పం, స్తోత్ర వ్యాఖ్యానాలతో ఆకట్టుకు ంటున్న కంటెంట్‌అందమైన చిత్రాలు, నాణ్యమైన ముద్రణతో ప్రత్యేక రూపకల్పనవేల సంఖ్యలో భక్తుల చేతుల్లో కనిపిస్తున్న ఆధ్యాత్మిక గ్రంథంప్రముఖ ఆధ్యాత్మిక రచయిత, జ్ఞాన మహాయజ్ఞకేంద్రం వ్యవస్థాపకులు పురాణపండ శ్రీనివాస్ రచించిన 'గౌరీపుత్ర నమస్తేస్తు' అనే గ్రంథం గణేశ నవరాత్రుల సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు సహా పలు ప్రధాన నగరాల్లో ఈ పుస్తకానికి భక్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ఈ గ్రంథంలో శ్రీ వరసిద్ధి వినాయక వ్రతకల్పంతో పాటు ఆదిశంకరాచార్యులు, ప్రాచీన రుషులు రచించిన ముఖ్యమైన స్తోత్రాలు ఉన్నాయి. వీటికి పురాణపండ శ్రీనివాస్ అందించిన వ్యాఖ్యానం సరళమైన, సౌందర్యవంతమైన భాషలో ఉండటంతో పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటోందని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అరుదైన గణపతి వర్ణ చిత్రాలు, ఆకర్షణీయమైన డిజైన్‌తో పుస్తకం ప్రత్యేకంగా నిలుస్తోంది. తెలంగాణ సచివాలయంలోని పలువురు అధికారులు సైతం



పుస్తక రూపకల్పన, కంటెంట్‌ను మెచ్చుకుంటున్నారు. ఏ ఫోర్ సైజులో, జపాన్ ఆర్ట్ పేపర్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో అత్యంత నాణ్యంగా ముద్రించిన ఈ పుస్తకం వేల సంఖ్యలో భక్తులకు చేరువైంది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ బడా గణేశ్ మండపంతో పాటు కూకట్‌పల్లి, మణికొండ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు, పలు ప్రముఖ కాలనీలలో భక్తుల చేతుల్లో ఈ గ్రంథం కనిపిస్తోంది. కిమ్స్ హాస్పిటల్స్ ఛైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, వారాహి చలనచిత్రం అధినేత సాయి కొర్రపాటి వంటి ప్రముఖుల సహకారంతో ఈ పుస్తకాన్ని భక్తులకు అందిస్తున్నారు. దాదాపు 100 పేజీలతో, మంత్ర, తంత్ర, యంత్రాత్మక విశేషాలతో కూడిన ఈ గ్రంథాన్ని ఒక "మంగళ మంత్ర పేటిక"గా తీర్చిదిద్దారు. రచపఏ ఫోర్ సైజులో, జపాన్ ఆర్ట్ పేపర్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో యితగా పురాణపంఏ ఫోర్ సైజులో, జపాన్ ఆర్ట్ పేపర్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో డ శ్రీనివాస్ శైలికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని, వారందరికీ ఈ గణపతి నవరాత్రుల వేళ 'గౌరీపుత్ర నమస్తేస్తు' ఒక అక్షర కానుకగా నిలిచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పిడుగు శబ్దానికే ఆగిన గుండెలు.. పల్నాడులో ఇద్దరు మహిళల మృతి



**పల్నాడు జిల్లా:** పల్నాడు జిల్లాలో పిడుగుల ధాటికి ఇద్దరు వృద్ధ మహిళలు మృతి చెందిన విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. నరసరావుపేట మండలంలోని వేర్వేరు గ్రామాల్లో ఈ దుర్ఘటనలు జరిగాయి. వివరాల్లోకి వెళితే..నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తల్లపనేని నాగమ్మ (63) పిడుగుపాటుకు సంభవించిన భారీ శబ్దానికి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ వెంటనే ఆమె గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు. అలాగే సమీపంలోని లక్ష్మీపురం గ్రామంలో మేకల వెంకాయమ్మ (60) కూడా పిడుగుల గర్జనకు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో ఆమెకు గుండెపోటు రావడంతో ప్రాణాలు విడిచారు. పిడుగుల ధాటికి వెలువడిన భారీ శబ్దాల కారణంగానే తమ వారు మరణించారని మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.